

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
గురువారం | 21 ఆగష్టు 2025




# "అన్నమాచార్య"ది అడ్డదారి

- 1940లో తాళ్లపాక చెరువు రిజిష్టర్ అయినట్లు ఆర్.హెచ్.
- పాతికేళ్లప్పుడే ప్రణాళికాబద్ధమైన ప్రజాద్రోహం
- "అన్నమాచార్య" సేవలో తరిస్తున్న రెవెన్యూ యంత్రాంగం

## - తప్పుడు ఎంట్రీలు, దొంగ రికార్డులు

**"పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమా" అంటూ రెవెన్యూ యంత్రాంగం మొత్తం పాతికేళ్లుగా అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్య సేవలో తరిస్తూనే వస్తోంది. ఫలితంగా సంబంధిత అధికారులంతా సివిల్ కిందే కాకుండా క్రిమినల్ చట్టాల కింద కూడా శిక్షలకు అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో అధికారుల భక్తి పారవశ్యాన్ని, "అన్నమాచార్య" వరాల జల్లులను పతాక స్థాయికి తీసుకెళ్లే మరో ఘరానా మోసం తాజాగా వెలుగు చూసింది. ఇది అడ్డదారిలో అడ్డ దిడ్డంగా ఆస్తులు సంపాదించేందుకు పాతికేళ్లప్పుడు చేసిన ప్రణాళికాబద్ధమైన ప్రజాద్రోహంలో ఒక పార్టు మాత్రమే!.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
రాజంపేట మండలం తాళ్లపాక గ్రామ చెరువుకు సంబంధించిన సర్వే నెంబరు 1085లోని 18.85 ఎకరాలు ఆర్.ఎస్.ఆర్. ప్రకారం చెరువైతే ఆర్.హెచ్.లో మాత్రం 1940లోనే రిజిష్టరైనట్లు చూపిస్తున్నారు. 1998లో రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 167/1998 నెంబరుగా అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరిట రిజిష్టరైన అదేసర్వే నెంబరుకు సంబంధించిన డాక్యుమెంటులో ఆ వివరాలు నమోదు చేశారు. దీనికి లింకు డాక్యుమెంట్లో (529/1992) మాత్రం ఆ వివరాలు లేవు. అంటే 1992లో అమ్మినోళ్లు ఆ భూమి ఏ రికార్డు ఆధారంగా తమకు వచ్చిందో రాయలేదు. కానీ కొన్నోళ్లు అమ్మేటప్పుడు మాత్రం తమకెలా వచ్చింది, తమకు అమ్మినోళ్లకు ఎలా వచ్చింది అనేది కూడా రాశారు. ఆ ప్రకారం ఈ భూమిని 1992లో తమకు అమ్మినోళ్ల నాయన గోపవరం జవ్వారెడ్డి 1940 జూన్ 15వ తేదీన కొనుగోలు చేశాడంట. డాక్యుమెంట్ నెంబర్ (959/1940) కూడా రాశారు కానీ ఎవరి దగ్గర కొన్నారనే విషయం మాత్రం రాయకుండా దాచిపెట్టారు. సులువుగా అర్థమయ్యేలా చెప్పాలంటే తల్లి పేరు చెప్పారుగానీ తండ్రి పేరు చెప్పలేకపోయారు. ఈ డాక్యుమెంట్ మొత్తం 12 పేజీలైతే తొమ్మిది పేజీలు ఇంగ్లీషులో, మూడు పేజీలు తెలుగులో ఉన్నాయి. ఈ మూడింటిలో కూడా ఒక పేజీలో మొత్తం పేర్లే ఉన్నాయి. మరోపేజీలో కాస్త అటూఇటుగా సగం మేటర్ ఇంగ్లీష్ లోనే ఉంది. అర్థం కాకూడదనే ఉద్దేశ్యంతో రాయించిన డాక్యుమెంటు కాబట్టి ఇలాగే ఉంటుందని విమర్శకులు చెబుతున్నారు.

**బ్రిటీషోళ్లు బలవంతపు రిజిస్ట్రేషన్లు చేయించేవాళ్లా?**
1992లో మే 15న రిజిష్టరైన డాక్యుమెంట్ నెంబర్ 529 అయితే 1940 జూన్ 15న రిజిష్టరైన డాక్యుమెంట్ నెంబర్ 959. అంటే 1992 కన్నా 42 ఏళ్ల క్రితం 1940లోనే రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగేవన్నమాట. ఈ ప్రకారం చూస్తే 1940లో పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నెలకు 174 రిజిస్ట్రేషన్లు జరిగితే 1992లో అంటే 42 ఏళ్ల తర్వాత రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం నెలకు 117 రిజిస్ట్రేషన్లే జరిగాయి. అదేమంటే అప్పట్లో బ్రిటీష్ గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ ఛార్జీల కోసం బలవంతపు రిజిస్ట్రేషన్లు చేయించేదని చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు.

**ఆర్.ఎస్.ఆర్.లో వాటర్ స్ప్రెడ్**


మిగతా 2లో












# రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్‌చార్జ్‌గా చమర్తి జగన్మోహన్ రాజు

-స్వయంగా ప్రకటించిన టిడిపి అధినేత,, - పులివెందుల ఒంటిమిట్ట అభినందన సమావేశంలో ప్రకటన,,,
-రాబోయే ఎన్నికల్లో రాజంపేటలో టిడిపి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచన,,,
-హర్షం వ్యక్తం చేసిన టిడిపి శ్రేణులు,,,
-రాజంపేటలో తెలుగుదేశం జెండా ఎగరవేయడమే లక్ష్యం: చమర్తి

2లో



సూర్య
www.suryaa.com
గురువారం
21 ఆగష్టు 2025

## ఘనంగా శ్రీ కోదండ రామాలయ ప్రాణ ప్రతిష్ఠ



**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలం కాట్నగల్లు పంచాయతీ కాకిమారిపల్లి గ్రామంలో బుధవారం తంబళ్ళపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ శ్రీ కోదండ రామాలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో శీరామ నామస్మరణతో మారు మోగినయు ఆలయానికి కలశ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం లో సీతారామ లక్ష్మీన, ఆంజనేయ స్వాములకు వివిధ పుష్పలతో అలంకరించి వేదమంత్రల తో ప్రతేక పూజలు నిర్వహించారు, అలాగే అన్నదానం నిర్వహించారు, సాయంత్రం సమయంలో మంగళ వాయిద్యాలు,బాణాసంచా వేడుకలుతో భజన భక్తులు పాటలు గానం చేస్తూ వివిధ పురవీధుల్లో సీతారాముల, లక్ష్మన స్వాములను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాయకులు షోరూం పూజారి సురేంద్ర, గోవిందు ఉత్తన్న, శ్రీను,తోట చంద్రమోహన్ రాయల్ మరియు నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, పద్మావతమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో సరస్వతి ఆలయం నిర్మించారు. బుధవారం పాఠశాలలోని సరస్వతి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనుగొండ మద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులతోపాటు పాఠశాలకు జన్మభూమికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, ఎంఈఓ నాగ సుబ్బరాయుడులు మాట్లాడుతూ పాఠశాలలో సరస్వతి ఆలయం తోపాటు విగ్రహ కార్యక్రమం నిర్వహించిన మాజీ మల్లయ్య కొండ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, పద్మావతమ్మ దంపతులు ఆదర్శప్రాయులని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## దోమల వ్యాప్తి అరికడితేనే ఆరోగ్యం

**కలికిరి మేజర్ న్యూస్:** దోమల వ్యాప్తి అరికడితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పిహెచ్సి వైద్యులు ప్రసన్న లక్ష్మీ వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భముగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా మలేరియా అధికారి అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు కలికిరి ఏఎన్ఆర్ కాలనీ నందు మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న, కమ్యూనిటీ వైద్యశాల వైద్యధికారులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్, కిరణ్ ఆధ్వర్యములో మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎంలు, ఎమ్మెల్ హెచ్ పి లు ఆశాలు ప్రతిజ్ఞ చేసి, దోమల నివారణ, దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణ నినాదాలతో కలికిరి లోని కాలనీ నందు ర్యాలీ చేయడం జరిగినది. వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగీ, చికున్ గునియా, బోధకాలు వంటి వ్యాధులు వస్తాయని, కీటక జనీత వ్యాధులపై అవహహన కల్పించారు. ప్రతి వారం ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా చేయాలని, ఇంటిలో మరియు పరిసరాలలో నిలువనీరు లేకుండా చేయాలని, ఆరోగ్య విద్య ద్వారా తెలియచేయడం జరిగినది. ఈకార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ముజీబ్ బాష, సి హెచ్ ఓ శాంతి, సూపెర్వైజర్ లు సుధాకర్, గిరిజ, హెల్త్ అసిస్టెంట్ లు షఫీ, జగన్ లు పాల్గొన్నారు.



## రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజును టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటించారు. బుధవారం ఉండవల్లిలో ఒంటిమిట్ట పులివెందుల జడ్పిటిసి ఎన్నికల విజయం సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందనసభలో ఆయన అందరి సమక్షంలో రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజును ప్రకటించారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలో టిడిపి శ్రేణులను ఒక్కతాటిపై తీసుకువచ్చి పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగిరేళ్ల కృషి చేయాలని సూచించారు. ఈ ప్రకటన సందర్భంగా టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని సంపూర్ణంగా నెరవేరుస్తానని, ప్రతి నాయకునికి కార్యకర్తకి అందుబాటులో ఉంటూ తెలుగుదేశం పార్టీ రాజంపేటలో జెండా పాతేలా కష్టపడి పని చేస్తానని, తనకి ఇచ్చిన ఈ అవకాశాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకుంటూ పార్టీ ప్రతిష్టను కాపాడుతానని ఆయన తెలియజేశారు. చమర్తి జగన్మోహన్ రాజుకు రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు ఇవ్వడంతో 6 మండలాలలోనూ ఆయన అనుచరులు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలకు సిద్ధమవుతున్నారు. మొత్తానికి విధేయతకు పట్టం కడుతూ పార్టీ అధినేత సరైన నిర్ణయం తీసుకున్నారని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారి వైద్యానికి టిడిపి యువనేత లోకేష్ కొణిదెల ఆర్థిక సాయం

**కురబలకోట, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోటలో నివాసముంటున్న ఇమామ్ బాషా కుమార్తె చిన్నారి అల్ఫియా కిడ్నీ మరియు ఊపిరితిత్తుల సమస్యలతో అనారోగ్యానికి గురయింది.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదు.ఈ విషయాన్ని స్థానిక నాయకులు టిడిపి నాయకులు మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం యువ నాయకుడు,ఎన్ఐఆర్ లోకేష్ నాయుడు కొణిదెల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో బుధవారం ఆయన చిన్నారి కుటుంబానికి వెళ్లి అల్ఫియా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేలు నగదును అందజేశారు.ఈ సందర్భంగా కొణిదెల లోకేష్ నాయుడు మాట్లాడుతూ తనకు చిన్నారులంటే ఎంతో ఇష్టమని,అలాగే అల్ఫియా చిన్నతనంలోనే అనారోగ్యం బారినపడింది.ఆ చిన్నారి త్వరగా అనారోగ్యం నుండి బయటపడాలని కోరుకున్నారు.అదేవిధంగా ప్రభుత్వం నుండి సహాయం అందేందుకు కృషి చేస్తామని,ధైర్యంగా ఉండాలని చిన్నారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు



## పోలీసుల అనుమతులతో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలి



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని పెద్దమండ్యం ఎస్.ఐ వెంకటేశ్వర్లు,ఎంపిడీఓ శ్రీధర్ రావు,తహసీల్దార్ తేజశ్వణిలు స్పష్టం చేశారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ హిందూ పర్వదినాలలో వినాయక చవితి ఎంతో ముఖ్యమైందని,ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,పోలీసు నిబంధనలకు లోబడే వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.మండలంలో చాలా గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీ అని,అందుకు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు ఆయా స్టేషన్ల పరిధిలో అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యం చేయరాదన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కావున వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని వారు సూచించారు.

## "అన్నమాచార్య"ది అడ్డదారి

**(మొదటి పేజీ తరువాయి)** ఆర్.ఎస్.ఆర్. ప్రకారం1085 సర్వే నెంబర్లోని 18.85 ఎకరాలు మొత్తం వాటర్ స్ప్రెడ్ (చెరువు). పట్టాదారు పేరుమాత్రం నూకా రామిరెడ్డి అని ఉంది. ఆయన పేరున్నప్పుడు చెరువు ఎలా అవుతుంది అనే అనుమానం తొలగిపోవాలంటే ఆర్.ఎస్.ఆర్ను., విలేజ్ మ్యాపును పక్కపక్కన పెట్టుకుని పరిశీలించి, స్థానికుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని అప్పటి రెవెన్యూ స్థితిగతులు, ఇప్పటి కోర్టు తీర్పులను బట్టి విశ్లేషిస్తే దీనిపై ఒక స్పష్టత వస్తుంది. 1085 పక్కన 1084 సర్వే నెంబర్ ఉంది. 1084 - 1లో 1.79 ఎకరాలు నూకా చెంచురెడ్డిది. 1084 - 2లో 1.84 ఎకరాలు రామిరెడ్డిది. ఈ రామిరెడ్డి భూమి ఆనుకునే 1085 సర్వే నెంబరు ఉంది. ఇది చెరువు నెంబరు అయినప్పటికీ అందులో కొంత భాగం ఎక్కువ కాలం ఖాళీగా ఉండేది. కాబట్టి రామిరెడ్డి వాళ్లు దాన్ని కూడా కలిపి వ్యవసాయం చేసుకుంటూ ఉండి ఉండవచ్చు. అందువల్ల 1085 సర్వే నెంబరు కూడా ఆయన అనుభవంలోనే ఉన్నట్లు రాశారు. అదే సమయంలో ఆయనకు దానిపై హక్కులు లేకుండా ఉండేందుకు రిమార్క్స్ దగ్గర వాటర్ స్ప్రెడ్ (చెరువు ముంపు) అని రాశారు. ఇలాంటి భూముల విషయాల్లో "ఒకసారి చెరువు భూములుగా వర్గీకరించాక వాటికి సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారు పేర్లు ఉన్నప్పటికీ వారికి ఆ భూమిపై హక్కులు ఉండవు" అని హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నట్టు న్యాయవాదులు చెబుతున్నారు. ఇది చూసి ఆర్.ఎస్.ఆర్.లో పేరున్నా చట్టపరంగా చెల్లుబాటు కాదా? అనే అనుమానం పెట్టుకోవాల్సిన పని లేదు. భూములకు సంబంధించి ఆర్.ఎస్.ఆర్. కచ్చితమైన రికార్డే. అయితే అందులో రిమార్క్స్ ఉండకూడదు. ఉదాహరణకు 1084 - 2, 1085 సర్వే నెంబర్లలోని భూమే తీసుకుందాం. 1084 - 2 నూకా రామిరెడ్డి పేరున ఉంది. రిమార్క్స్ దగ్గర ఏం రాయలేదు. కాబట్టి ఆ భూమిపై ఆయనకు హక్కు ఉంటుంది. కానీ 1085 విషయానికి వచ్చేసరికి అది ఆయన పేరున ఉన్నా రిమార్క్స్ లో వాటర్ స్ప్రెడ్ అని ఉంది కాబట్టి ఆయనకు దానిపై హక్కులు ఉండవు. చెరువులో నీళ్లు తగ్గినప్పుడు పంట పండించుకునే వెసులుబాటు మాత్రం ఉండేది.

**ఆర్.హెచ్.లో ఉందంటే అది తప్పుడు పత్రమే!**

ఆర్.ఎస్.ఆర్. ప్రధానంగా భూమి స్వభావాన్ని గుర్తించడానికి ఉద్దేశించిన రికార్డు అయితే ఆర్.హెచ్. యాజమాన్యాన్ని గుర్తించడానికి ఉద్దేశించినది. ఆర్.హెచ్.లో రిజిస్ట్రేషన్ అయినట్లు రికార్డు ఉన్నా ఆర్.ఎస్.ఆర్.లో భూమి స్వభావం చెరువు(ప్రభుత్వ భూమి)గా ఉంటే ఆ రిజిస్ట్రేషన్ చెల్లదు. ఆది తప్పుడు రిజిస్ట్రేషనుగా గుర్తించబడుతుంది. పైగా 1940 అంటే బ్రిటీషోళ్ల హయాం. అప్పట్లో ఇలాంటి మోసాలకు తావే లేదు.

**ఇక్కడ తడి... అక్కడ పొడి**

ఈ గోల్ మాల్ వ్యవహారం తెలుసుకున్న కొంతమంది "ఆర్.ఎస్.ఆర్. చెరువు ఆనుకుని ఉండే తాళ్లపాకలోనే ఉంటుంది కాబట్టి ఇంకా తడి ఆరి ఉండదు. ఆర్.హెచ్. ఎక్కడో పుల్లంపేటలో ఉంటుంది కాబట్టి తడి ఆరి పొడిబారి ఎండిపోయి ఉంటుంది" అని సెటైర్లు వేస్తున్నారు. ఆర్.ఎస్.ఆర్. అనే రికార్డు ఫీల్డ్ మీద సర్వే చేసి చాలామంది కలిసి తయారు చేసేది. ఇది వీఆర్వో దగ్గరే కాకుండా తహసీల్దారు, కలెక్టరు, సీసీఎల్ఏ కార్యాలయాల్లోనూ లభ్యమవుతుంది. ఆర్.హెచ్. అలా కాదు. అది సంబంధిత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో తప్ప మరోచోట ఉండొచ్చనే ఆలోచన కూడా చాలామందికి రాదు. చట్టప్రకారం కనీసం మరో రెండుచోట్ల అయినా భద్రపరచాలి కదా అనే అనుమానంతోనో, ఆధారంతోనో ఏ అధికారిని అడిగినా ఆ రికార్డులు తమకు సంబంధం లేదంటున్నారు. రెవెన్యూ కార్యాలయాలు మహా సముద్రాల వంటివైతే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు ఇంట్లో చేదబావి లాంటివి. సముద్రానికెళ్లి స్నానం చేసి వచ్చినా పదిమందికీ తెలిసిపోయి అదో పెద్ద చర్చనీయాంశమైపోతుంది. ఇంట్లోని చేదబావిలో తెల్లవార్లూ ఈతలాడినా ఎవ్వరికీ తెలీదు. ఒకవేళ ఆ పక్కోళ్లో ఈ పక్కోళ్లో చూసినా మనకెందుకులే అనుకుంటారు. అందుకే అక్రమార్కులు మూలపడిన చేదబావి లాంటి పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును ఎంచుకుని నచ్చిందో, వచ్చిందో రాసేసుకుని వాటిని ఆర్.హెచ్. రికార్డులుగా, నకళ్లుగా చెలామణి చేయిస్తున్నారు.

### పిల్ పడితే బాధ్యులకు జీవిత ఖైదు

చెరువులను డ్రై ల్యాండ్‌గా మార్చిన ఈ మోసం కేవలం భూకబ్జా మాత్రమే కాదు, ప్రణాళికాబద్ధమైన ప్రజా ద్రోహం. కళ్లు మూసుకుని క్రిమినల్ కేసులు పెట్టేయొచ్చు. తప్పుడు ఎంట్రీలు సృష్టించిన వారు, వాటిని చెల్లుబాటుగా మార్చిన వారు జీవిత ఖైదుకు అర్హులవుతారు. అన్ని ఆధారాలతో ఎవరైనా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) వేస్తే ఐపీసీ సెక్షన్ 120బి(కుట్ర), 420(మోసం), 467, 468(రికార్డులు ఫోర్జరీ), 471(ఫోర్జరీ డాక్యుమెంట్లను ఉపయోగించడం) కింద వీళ్లందరికీ ఏడేళ్ల నుంచి జీవితఖైదు వరకు శిక్షలు పడతాయి. వాల్టా చట్టం-2002 కింద కూడా శిక్షార్హులవుతారు.



**- కానాల విజయభాస్కరరెడ్డి, న్యాయవాది**



## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వైఎస్ఆర్సిపి ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు ముజీబ్

రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ కు హాజరైన మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రైల్వేకోడూరు వైయస్సార్సీపి ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు మరియు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఆయన్ని కలవడం జరిగింది.

## అన్నమయ్య జిల్లాలో 12 బార్లు మంజూరు

-ఎక్సైజ్. సిఐ సుబ్బారెడ్డి



పీలేరు మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలో 12 బార్లు మంజూరయ్యాయని ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ అయిన విషయం అందరికీ తెలిసిందేనని ఇందులో మదనపల్లికి 6 రాయచోటికి 3 రాజంపేటకు 2, పీలేరు1 మంజూరు అయిందని స్థానిక ఎక్సైజ్ సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు. బారు నడుపుకొనుటకు రుసుము 35 లక్షలు నాన్ రిఫండబుల్ ఫండ్ ఐదు లక్షలు ప్రాసెసింగ్ ఖర్చుల కింద 10వేలు ఆ రూపాయలు ఈనెల 26వ తేదీ లోపల ఆన్లైన్లో చెల్లించాలని, 28వ తేదీ కలెక్టర్ కార్యాలయంలోని పి జి ఆర్ ఎస్ హాల్లో లాటరీ విధానం జరుగుతుందని ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చు అని. సుబ్బారెడ్డి తెలిపారు.

## 22న ప్రత్యేక విద్యుత్ అదాలత్

చిట్వేలు, మేజర్ న్యూస్: 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణ నందు శుక్రవారం అనగా 22.08.2025 వ తేదీన ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడునని రాజంపేట డివిజన్ విద్యుత్ శాఖ ఈ. ఈ. యన్ రాజశేఖర్ రెడ్డి తెలిపినారు. ఈ విద్యుత్ అదాలతో చైర్ పర్సన్ వి శ్రీనివాసు ఆంజనేయ మూర్తి, రిటైర్డ్ జడ్జి ఆర్థిక మరియు సాంకేతిక సభ్యులు: శ్రీ జి మధుకుమార్ గారు మరియు స్వతంత్ర సభ్యులు: శ్రీమతి దబ్బు విజయలక్ష్మి గారు పాల్గొంటారని తెలిపినారు. కనుక పెనగలూరు, పుల్లంపేట మరియు చిట్వేలి మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు హాజరు కావాలని తెలినారు. ఈ కార్యక్రమము ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకుని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఆదిత్య కళాశాలలో అట్టహాసంగా ఆవిష్కాంధ్ర కార్యక్రమం

- వర్చువల్ విధానంలో పాల్గొన్న అధ్యాపకులు,విద్యార్థులు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు బుధవారం (ఆవిష్కాంధ్ర) ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్.టీ.ఐ.హెచ్)ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్ రెడ్డి,కళాశాల ప్రెసిడెంట్ ఎం.నాగమల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్ యొక్క ఆవశ్యకత గురించి తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ స్టార్టప్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు.రాష్ట్రంలో సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమానికి ఆదిత్య కళాశాల నుండి 400 మంది విద్యార్థులు 8 మంది ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.



# ఆత్మ వారి సౌజన్యంతో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం





రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట పంచాయతీ లక్ష్మీగారిపల్లి గ్రామంలో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం సద్ద పంటలో జరిగినది.ఇందులో భాగంగా సద్ద పంటలో విత్తన శుద్ధి మరియు నానో ఎరువుల ఉపయోగం గూర్చి డెమో కండక్ట్ చేయడం జరిగినది. అధిక మోతాదులో యూరియా డిఎపి ఎంఓపి వాడటం వలన చీడపీడలు అధికంగా ఆశించి రైతుకు నష్టం కలిగిస్తుంది కాబట్టి యూరియాకి బదులు నానో ఎరువులను వాడవల్సిందిగా వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ పొలంబడి కార్యక్రమం ఆత్మ వారి సౌజన్యంతో ప్రతివారం లక్ష్మీ గారి పల్లి రైతు పొలంలో జరపడం జరుగుతుంది . విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే 15- 20 రోజుల వరకు ఎటువంటి శిలీంద్రాలు ఆశించకుండా పంటను కాపాడుకోవచ్చు అని రైల్వే కోడూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ మనీ తెలిపారు. రైతులు తాము వేసిన పంటను ఈ క్రాప్ బుకింగ్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూర్ ఏడిఏ ఎస్ మనీ ,వ్యవసాయ అధికారి సందీప్ , కోడూరు డివిజన్ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ బాలసుబ్రమణ్యం ,శెట్టిగుంట వీహెచ్ఎ ఉదయభాను మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

## ప్రజల నుండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

-తహసీల్దార్ మహబూబ్ చాంద్



సుండుపల్లి మేజర్ న్యూస్: చౌక దుకాణాల వద్దకు వచ్చే ప్రజల నుండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండే విధంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తాసిల్దార్ మహబూబ్ చాంద్ పేర్కొన్నారు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చౌక దుకాణపు డీలర్లు కు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్డు హోల్డర్స్ తో మంచిగా వ్యవహరించి వారికి సరైన పద్ధతిలో సరుకులు పంపిణీ చేయాలన్నారు వికలాంగులకు వారి ఇంటి దగ్గరకు వెళ్లి సరుకులు పంపిణీ చేయాలని సూచించారు 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు చౌక దుకాణం తెరిచి ఉండే విధంగా రోజుకు ఒక కార్డు ఎంట్రీ చేయాలన్నారుడిప్యూటీ తాసిల్దార్ యునిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సరైన సమయంలో కార్డుదారులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని రేషన్ కార్డుదారుల నుండి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు చౌక దుకాణపు డీలర్లు పాల్గొన్నారు.

## నాలుగు రోడ్ల కూడలిలో సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలి

-సర్వసభ్య సమావేశంలో నాయకులు నిరసన



కలికిరి మేజర్ న్యూస్: తిరుపతి అనంతపూర్ నేషనల్ హైవే నుంచి కలికిరి నాలుగు రోడ్ల కూడలికి సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని సర్వసభ్య సమావేశంలో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన ఇన్చార్జి ఎంపీడీవో రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు తిరుపతి అనంతపూర్ హైవే లోని తాన మిట్ట మీద ఉన్న నాలుగు రోడ్ల కూడలిలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి తిరుపతి, మదనపల్లి వైపు నుండి కలికిరికి వచ్చే వాహనాలకు, ఆర్టీసీ ప్రయాణికులకు తలెత్తుతున్న ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నాలుగు లైన్ల రహదారి లో తిరుపతి వైపు నుంచి కలికిరి వచ్చే టప్పుడు బెస్తపల్లి వద్ద, మదనపల్లి వైపు నుండి వచ్చేటప్పుడు టేకుల కోన వద్ద సర్వీస్ రోడ్ లోకి వస్తే మధ్యలో ఎక్కడా కూడా హైవే రోడ్డు నుంచి సర్వీస్ రోడ్డులోకి లింక్ రోడ్డు లేకపోవడంతో ఆర్టీసీ బస్సులు కలికిరి కి రాకుండా హైవే పైన మదనపల్లి, తిరుపతి కి వెళ్లిపోతుండడంతో తిరుపతి, మదనపల్లి నుండి కలికిరికి రావలసిన ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంత్రం ఏడు గంటలు దాటితే తిరుపతి, మదనపల్లి ఆర్టీసీ బస్సులు కూడా కలికిరి కి రాకుండా హైవే పైన వెళుతుండడంతో స్థానిక ప్రజలు, అనారోగ్య బాధితులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు కూడా ఆర్డినరీ బస్సులు కోసం గంటల కొద్ది నిరీక్షణ చేసి ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో రియాజ్ అహ్మద్ సమావేశానికి విచ్చేసిన ఆర్ అండ్ బి, పీలేరు ఆర్టీసీ డిపో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి పై అధికారులతో చర్చించాలని ఆదేశించారు. సభ్యులు ఇచ్చిన డిమాండ్లను రిజర్వేషన్ లో పెట్టి పై అధికారులకు నివేదిక పంపిస్తానని తెలిపారు.

## జిల్లా పరిశ్రమల అధికారిని కలిసిన బీజేపీ నాయకులు

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో జిల్లా పరిశ్రమల అధికారి కె.కృష్ణకిషోర్ని బుధవారం తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండల వైస్ ప్రెసిడెంట్ సునీత నారాయణవర్మ, పసుపులేటి గోపిలు మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన తంబళ్లపల్లి నియోజకవర్గానికి నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరామన్నారు.కేంద్ర ప్రభుత్వం సహాయ,సహకారాలు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో నూతన పరిశ్రమలు తీసుకురావాలని తెలియజేశామన్నారు.జిల్లా పరిశ్రమల అధికారి సానుకూలంగా స్పందించి తంబళ్లపల్లి నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తామన్నారు.ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిశ్రమల ఏర్పాటు అంశాలను పరిశీలిస్తామన్నారు.అదేవిధంగా చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు యువతకు ప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలు అందజేస్తామన్నారు.



# కళారూపాలలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం




- సెప్టెంబరు 11, 12వ తేదీలలో కళా ఉత్సవ్ పోటీలు
- ఈ పోటీలకు 9,10,11,12 తరగతుల విద్యార్థులు అర్హులు
- డీఈవో సుబ్రహ్మణ్యం వెల్లడి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉమ్మడి వైయస్ఆర్ కడప జిల్లా స్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలు సెప్టెంబర్ 11, 12 తేదీలలో రాయచోటి డైట్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యంతెలిపారు. బుధవారం ఉదయం డైట్‌లో కళా ఉత్సవ్ 2025 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళలు, సాంప్రదాయ కథ చెప్పడం వంటి విభాగాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, కళారూపాలను ప్రోత్సహించడమేఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని ఆయన వివరించారు. ఈ పోటీలను వ్యక్తిగత మరియు బృంద విభాగాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగు తుందన్నారు. ఈ పోటీలకు సంబంధించిన ఇతర వివరాల కోసం జిల్లా నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి 9440246825ని సంప్రదించ వచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలోడైట్ అధ్యాపకులు తిరుపతి శ్రీనివాస్, శివ భాస్కర్, వెంకట సుబ్బారెడ్డి, గిరిబాబు యాదవ్, కేదార్నాథ్, శివప్రసాద్, కలీముల్లా, మోహన్ నాయక్, ఛాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి వీడ్కోలు సన్మానం



**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** కె.వి పల్లి మండలం పాలెంగడ్డ ప్రాథమిక పాఠశాలలో గత 9 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన బండి రెడ్డెమ్మ ను ఈ రోజు పాలెం గడ్డ పాఠశాల లో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆధ్వర్యం లో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా మండల విద్యా శాఖాధికారులు పి రెడ్డి భాషా డి సుబ్రమణ్యం రెడ్డి లు విచ్చేసారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖాధికారులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా బి. రెడెమ్మ ఎంతో మంది విద్యార్థుల కి చక్కగాబోధనచేసిఅత్యుత్తమ ఉపాధ్యాయులలో ఒకరిగా నిలిచారని,అలాగే పాలెంగడ్డ పాఠశాలలో పచ్చదనాన్ని పెంచి, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు చదువుకునేలా తీర్చి దిద్దారనీ తెలియజేశారు. ఆమెతన జీవితంలో మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని అన్నారు. అనంతరంమండలవిద్యా శాఖాధికారులు ఆమెను దుశ్శలువాతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంనకు ఇంకా సమీప పాఠశాలలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులువిచ్చేసి ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు కూడా ఆమెను సన్మానించి ఆమె సేవలనుగుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రధా నో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల కమిటీసభ్యులు,అంగన్వాడీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి శిక్షణ కార్యశాలకు ఎంపికైన చిట్వేలు ఉపాధ్యాయుడు




ప్రశంసలందుకుంటున్న శివన్నారాయణ గౌడ్

**చిట్వేలి, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, ఆదేశాల మేరకు శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా మండలి (సి ఎస్ ఆర్ ఐ )వారు జిగ్యాస కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా 30 మంది ఉపాధ్యాయులుశాస్త్రవేత్తలు ముఖాముఖి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చిట్వేలి ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఏ. శివన్నారాయణ గౌడ్, బెంగళూరులోని జాతీయ వైమానిక అంతరిక్ష ప్రయోగశాల నందు ఏరో డైనమిక్స్ విమాన విడిభాగాలు, నానో మెటీరియల్స్ ల పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి సంస్థ డైరెక్టర్ జిగ్యాస మోడల్ అధికారి డాక్టర్ వి.పి.ఎస్. నాయుడు , ద్వారా సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు ,మరియు ఉపాధ్యాయ సిబ్బంది శివన్నారాయణ గౌడ్ ,ను అభినందించడం జరిగింది.



# డిప్యూటీ డిఇఓ నాగయ్యకు ఘనసత్కారం



**నందలూరు,మేజర్‌న్యూస్ :** నందలూరు మండల విద్యాశాఖ అధికారిగా ఉంటూ ఇటీవల రాయచోటి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన లంకాయ గారి నాగయ్యనుబుధవారం ఘనంగా సత్కరించారు. స్థానిక నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకట రమణఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు,బోధనబోధనేతర సిబ్బంది ఆయనకు శాలువా కప్పి, పూలమాలవేసి ఘన సత్కారం చేశారు. ఉప విద్యాశాఖఅధికారిగా పాఠశాల విద్యాశాఖకు గొప్ప పేరు వచ్చేలా చేసి భవి ష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలం కరించేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 అనంతకృష్ణ, ఉపాధ్యాయులు గ్లోరీకిరణ్ ఉజాల, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, శిల్పి ఆనందాచారి, గీత, జ్యోతి ప్రియ, ఆర్ వి రమణమ్మ, పి. విజయ కుమారి, గౌరీ, మస్తాన్,గాయత్రీదేవి, డాక్టర్ శర్వాణి, షాకీర్ హుస్సేన్, పెం చలయ్య, సిఆర్‌పి అరుణ జ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులు బి సంస్కృతికి వారధులు

బిజెపి అధ్వర్యంలో 30 న సంచార అర్ధసంచార విముక్త జాతుల దినోత్సవ సభ – పోతు గుంట రమేష్ నాయుడు




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** సంచార జాతులు సంస్కృతికి వారదులనీ బిజెపి నాయకులు పోతుకుంట రమేష్ నాయుడు తెలియజేశారు. బుధవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంచార అర్ధసంచార విముక్త జాతుల దినోత్సవం సభ ఈ నెల 30వ తారీఖున విజయవాడలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా దానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుకుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సంచార జాతులు సదాచార వారసులు సంస్కృతికి వారదలు ఈ సంచార జాతులు అని అన్నారు. వీరు దేశవ్యాప్తంగా నలుమూలల తిరుగుతూ కలలకు మన కూడా కలిగిస్తూ ఆచారాలకు రూపం ఇచ్చారు సనాతన ధర్మానికి వారదులుగా ఉండి సాంస్కృతిక వైభవం పునరుద్ధన కోసం బాటలు వేస్తూ సంచారం చేస్తూనారు . దేశ స్వతంత్రం పోరాటసమయంలోకూడావీరుగ్రామగ్రామాలు తిరుగుతూ తమ పాటల ద్వారా తమ కలల ద్వారా ప్రజలను చైతన్యం చేసినటువంటి గొప్ప సాంస్కృతిక వారసులు ఈ సంచార జాతులు వారు అటువంటి గుర్తించి ఈనెల 30వ తారీఖున విజయవాడలో పెద్ద ఎత్తున వారి సమస్యల గురించి పెద్ద ఎత్తున బిజెపి ఆధ్వర్యంలో సభ నిర్వహించడంజరుగుతుందనిఈసభకు మన జిల్లాలో ఉన్నటువంటి సంచారజాతులైన వారు బుడగజంగాలు పూసల దేవర గంటసాయిబుదాసరిదొమ్మరిరెల్లివడ్డెర ఎరుపుల యానాది బుడబుక్కల పిచ్చిగుంట ఇలా అనేక జాతులు మన దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఆధారంగా నోచుకోకుండా ఉన్నారు వీరందరినీ ఒక తాటిపైకి తీసుకొని వచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం సభ ఏర్పాటు చేయడం జరిగిందనిఈ సభలో వారికి స్థిర నివాసం కలగాలి విద్యా అవకాశం అందాలి కలలకు గుర్తింపు రావాలి వారసత్వం గౌరవించబడాలి అని ఎన్నో ఎండ్‌గా వారు కలలు కన్నారు అవన్నీ సాధన కోసం ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందని కావున ఈ సభ ను సంచార జాతులు వారందరూపాల్గొనిదిగ్విజయంచేయాలనివారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీ పాపయ్య బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరీష్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి పాల్గొన్నారు.

# అంబేద్కర్ సాక్షిగా వెలగని వీధి దీపాలు పేరుకుపోయిన చెత్త

▪ ఆ గ్రామపంచాయతీకి వర్తించని స్వచ్ఛ ఆంధ్ర ▪ అక్కడ అధికారి చెప్పిందే వేదం ఎవరు చెప్పినా వినని వైనం





**చిట్వేలి, మేజర్ న్యూస్** : ఆ గ్రామపంచాయతీకి కనపడని స్వచ్ఛ ఆంధ్ర ప్రభుత్వ విధానానికి గాలికి వదిలేసిన అక్కడి అధికారి గత ఐదు సంవత్సరాల నుండి పన్ను వసూలు చేస్తున్నారే తప్ప ఆలనా పాలన ఆ అధికారికి పట్టదు ఆయన చెప్పిందే వేదం పై అధికారుల మాట కూడా బేఖాతరు. వెలగని వీధి దీపాలు, పేరుకుపోతున్న చెత్త, లబోది బోమంటున్న ప్రజలు ఏమి పట్టనట్లు ఎందుకు ఉన్నారన్నప్రశ్నకు సమాధానం ఎక్కడ అన్నవిధంగా మారింది చిట్వేలి మండల పరిధిలోని కె ఎస్ గ్రహారం,పంచాయతీ తీరు గత ఐదు సంవత్సరాల నుండి అంబేద్కర్ సాక్షిగా సుమారు 50 ఇండ్లు నిర్మాణంజరిగిందిపన్నువసూలలోఎక్కడ రాజీపడని ఆ అధికారి గతంలో కూడా అదే అంబేద్కర్ సర్కిల్ లో ఉన్న ఓ పాఠశాల యాజమా న్యం ఫిర్యాదు చేసిన ఉన్నత స్థాయి అధికారులు ఆ అధికారికి చెప్పినఆపంచాయతీఅధికారికి మాత్రంఏమీపట్ట నట్లు వ్యవహరించాలన్న ఆరోపణ లుగొప్పుమంటు న్నాయి.పన్ను వసూలు విషయంలో పోట్లాడి మరి పన్ను వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛ ఆంధ్ర విషయంలో ఆ అధికారి నిమ్మకునీరెత్తినట్లువ్యవహరిస్తున్నారనిఆ ప్రాంత ంలో నివసిస్తున్న ప్రజలు అంటున్నారు. నాలుగు కుండలి వద్ద పొద్దుపోతే చాలు చిమ్మ చీకటి ఏమి జరిగినా కనపడని వైనం వీటన్నిటి విధానాన్ని అమలు చేయాల్సిన అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లుఉన్నారని విమర్శలు గొప్పుమంటున్నాయి. గతంలో కూడా డిఎల్‌పిఓకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వెలగని వీధి దీపాలు అదే పాఠశాల ఎదురుగా చెత్త పేరుకుపోయి దుర్గంధం విరజల్లు తున్నదోమలఉత్పత్తితోఅక్కడిప్రజలు బాధపడు తున్న ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంతప్రజలుఆవేదనవ్యక్తంచేసేపరిస్థితి నెలకొంది. ఇలాగే ఉంటే జిల్లా సర్వోన్నత అధికారికి ఫిర్యాదు చేస్తామనిఅక్కడున్నప్రజలుపాఠశాల యాజమాన్యం అంటున్నారు. బోర్ వేశారు అక్కడ కుళాయి కనెక్షన్లు ఇంతవరకు ఇవ్వకుండానే ఉన్నారు. పన్ను విషయంలో మాత్రం అంత శ్రద్ధ వహించిన వారు ఇవన్నీ సమకూర్చాలన్న విషయాన్ని తెలియదా అని ప్రశ్నించారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి అంబేద్కర్ సర్కిల్ వద్ద అన్ని సమకూర్చాలని స్వచ్ఛ ఆంధ్ర ఇక్కడ కూడా వర్తింపచేసి శుభ్రతకు మారిపోయారుగా నిలవా లని ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఉన్నత స్థాయి అధికారులను వేడుకుంటున్నారు.

# సంజయ్ కుమార్‌ని కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కడప రైల్వే స్టేషన్ నందు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వత్సవ ని డిఆర్సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని స్టాపేజీలు, చెన్నై సెంట్రల్ రైల్వే కోడూరు స్టాపింగ్ రాజంపేట హరిప్రియ స్టాపింగ్, చెన్నై మెయిల్, హరిప్రియ రైల్వే కోడూరు స్టాపింగ్ అనంతరం శెట్టి గుంట,పుల్లంపేట నంద్యాల డెమో స్టాపింగ్, ఓబులవారి పల్లి తిరుమల, రాయలసీమ స్టాపింగ్, రామయ్య పాలెం ఎల్ 87 గేట్ దగ్గర నీళ్లు తోడేయాలని, రెడ్డిపల్లి ఇంటర్ సిటీ, అరకోణం స్టాపింగ్ తదితర అంశాల మీద వినతి పత్రం అందజేసారు.



# మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఏ ఎస్ పి వెంకటాద్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగపు ఆధ్వర్యంలో బుధవారం నాడు ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా అడిషనల్‌సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎం. వెంకటాద్రి హాజరయ్యారు. ఈసందర్భంగాఆయన మాట్లాడు తూ అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలలో సీనియర్ విద్యార్థులుజూనియర్ విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని, ర్యాగింగ్ రహిత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని సూచించారు. ర్యాగింగ్ కార్యక్రమాలకు పాల్పడితే పోలీసు శాఖ కేసులు నమోదు చేసి తద్వారా యువత విద్య,ఉద్యోగ ఉపాధిఅవకాశాలకు శాశ్వతంగా దూరమవుతారని తెలియజేశారు. జూనియర్ మరియు సీనియర్ విద్యార్థులుకళాశాలలోసోదరుభావంతో, క్రమశిక్షణ తోచదువుపైశ్రద్ధకనబరిచి సమాజంలో గుర్తింపును సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించా లని వివరించారు. యువతమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, గంజాయి, కొకైన్, హెరాయిన్,గుట్కా ,పొగాకు ,ఆల్కాహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం వంటిదుష్ప్రభావాలకుగురిఅవుతారని వివరించారు .మత్తు పదార్థాలకు బానిసైన వారి కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా ఇబ్బం దులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు. కావున యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాగింగ్ 1997 యాక్టు ప్రకారం నేరం రుజువైతే ఆరు నెలల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కళాశాల ఆవరణలో ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల వినియోగం వలన జరిగే అనర్థాలను విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కోసం దృశ్య రూపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ విష సంస్కృతిని ప్రతి విద్యార్థి బహిష్కరించి క్రమశిక్షణతో విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అభిప్రాయపడ్డారు. మత్తుపదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికా వేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాదకరంగా



మారుతుందని వివరించారు. మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. మత్తుపదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోని కి తీసుకెళ్లి చైతన్యం కలిగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ,వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర, ర్యాగింగ్ మరియు డ్రగ్ అబ్యూస్ కమిటీ కన్వీనర్ కె. మురళి ఎన్ ఎస్ ఎస్ విభా గాధిపతికేరెడ్డయ్యవివిధవిభాగాధి పతులు, అధ్యా పకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వ్యాపార సంస్థను ప్రారంభించిన యల్లటూరు శ్రీనివాస రాజు



**నందలూరు,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం ,నందలూరులో షేక్ సైఫుల్ల ఎస్.ఎస్ టూర్స్ ట్రావెల్స్ అనే వ్యాపార సంస్థను బుధవారం వారి ఆహ్వానం మేరకు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ప్రారంభించి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, నాసిర్ , నవాబ్ జాన్ , సియాన్,జానీ,రిహాన్,అల్తాఫ్‌యల్లటూరుశివరామరాజు, యెద్దల విజయ సాగర్,సమ్మెటశివప్రసాద్,ఆకులచలపతి,తిప్పాయపల్లెప్రశాంత్ , జయచంద్రా రెడ్డి, పుత్తా నాగేశ్వరరావు, చామంచి పెంచలయ్య, మట్టిబాబు , రాజు , వెంక టయ్య ,మావిళ్ళ రవి, పత్తి నారాయణ ,సుదర్శన్, సురేంద్ర పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్

ముున్సిపల్ కమిషనర్ శ్రీ జి. శ్రీనివాసులు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు ప్రజల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ తెలియజేశారు, పట్టణ పరిధిలో స్ట్రీట్ లైట్స్ పనిచేయకపోవడం, చెత్త సేకరణ లో అంతరాయం, డ్రైనేజీ సమ స్యలు, నీటి సమస్యలు వంటి ఏవైనా ఇబ్బందులు ఎదురైనా వాటిని వెంటనే మున్సిపల్ కార్యా లయానికి తెలియజేయాలని ఆయన సూచించారు. ప్రజల సౌక ర్యార్థంటోల్‌ఫ్రీ నెంబర్ 08565 240336 అందుబాటులో ఉంచబడింది ఆయన తెలిపారు. ఈ నంబర్ ద్వారా ఇచ్చే ఫిర్యాదులను అధికారులు వెంటనేనమోదుచేసిసమస్యపరిష్కారానికిచర్యలుతీసుకుంటారని తెలిపారు. ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధి సాధ్యమని, అందువల్ల ప్రతి ఒక్కరూ సమస్యలను ఈ నంబర్‌కు తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదానం మహా పుణ్యకారం - అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్న మయ్య జిల్లా,సానిపాయ, వెల్లలూరు వాండ్లపల్లి వాస్తవ్యులు పునర్విక రెండవ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి గుగ్గిళ వెంకట మల్లేష్,తల్లి గుగ్గిళ శ్రావణి దంపతుల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో బుధవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాతలు గుగ్గిళ వెంకట మల్లేష్,గుగ్గిళ శ్రావణి దంప తులు మాట్లాడుతు మా కూతురు పునర్విక రెండవ పుట్టిన రోజు సందర్భముగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించి నందుకు చాలా సంతో షంగాఉందనితెలిపారు. ఈ కార్యక్రమంలోరీజనల్‌చైర్మన్‌లయన్ షేక్.మహ మ్మద్,కోశాధికారి కె.మనోహర్ రాజు, వృద్ధాశ్రమం సిబ్బంది, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య రక్షణలో డీ-వార్మింగ్

చిట్వేల్ జిల్లా పరిషత్ పాఠశాలలో అల్బండాజోలు టాబ్లెట్లు పంపిణీ



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేల్ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దుర్గారా జ,ఆధ్వర్యంలో నేషనల్ డీ-వార్మింగ్ డే (ఎన్ డిడి)కార్యక్రమం నిర్వహించారు. గతంలో 12-08-2025న రాష్ట్రవ్యాప్తంగా డీ-వార్మింగ్ కార్యక్రమం నిర్వహించగా, టాబ్లెట్లు తీసుకోని విద్యార్థులకు బుధవారం,మాఫాప్‌రౌండ్‌లోఆల్బండాజోలుటాబ్లెట్లుపంపిణీ చేశారు. నులిపురుగుల నుండి రక్షణపిల్లలకు ఆల్బండాజోలు టాబ్లెట్ ఇవ్వడం ద్వారా నులిపురుగుల సమస్యను నివారించవచ్చని, అలాగే వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు. టాబ్లెట్‌ను మింగడం వలన పిల్లలు శారీరకంగా దృఢంగా మారి, రక్తహీనత వంటి సమస్యల నుండి దూరంగా ఉండగలరని వివరించారు.ఈ కార్యక్ర మంలో హెల్త్ సూపర్వైజర్ఇస్మాయిల్‌బాషా,ఎం.ఎల్.హెచ్.పికల్పనాఏఎన్‌ఎం కృష్ణవేణిఆశా వర్కర్లు లక్ష్మి, పద్మ, కన్యాకుమారి,పాల్గొని విద్యా ర్థులకు టాబ్లెట్లను పంపిణీ చేసి,వాటిఉపయోగాన్నివివరించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన డీ-వార్మింగ్ కార్యక్రమం చిట్వేల్‌లో విజయవంతంగా కొనసాగింది.కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెడ్డీస్ అసోసియేషన్ ద్వారా ఆర్థిక సహాయం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రెడ్డీస్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం. రామిరెడ్డి ధ్వజా రెడ్డి మాట్లాడుతూ మీ సేవలో ఎల్లవేళల కొనసాగాలని కోరారు. దేసూరి శ్రీనివాసులు రెడ్డి.రాఘవరాజపురం. కోడూరు. రెడ్డీస్ అసోసియేషన్ సభ్యులు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణంగా చనిపోయారు కమిటీ సభ్యులు కాబట్టి ఆ కుటుంబ సభ్యులకు 50 వేలు రూపాయలు సహాయం కోడూరు వైయస్సార్సీపి కన్వీనర్ మండల వైస్ ఎంపిపిరామిరెడ్డి ధ్వజా రెడ్డి చేతుల మీదుగా రెడ్డీస్ అసోసియేషన్ అధ్యక్షులు నాయని మహేశ్వర రెడ్డి మాజీ అధ్యక్షులు మన్నూరు చంద్ర శేఖర్ రెడ్డి. మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి. కోడూరు ఉప సర్పంచ్ శివ సాయి . యర్రంరెడ్డి రవీంద్రారెడ్డి, సిద్ధా రెడ్డి. ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

## చెంగల్ రాయుడు భౌతిక కాయానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నివాళులు

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులువారిపల్లి మండలం బొమ్మవరం కమ్మపల్లి పంచాయతీ శేసేక్కాగారిపల్లి గ్రామానికి చెందిన ఎ ఆదెయ్య కుమారుడు చెంగల్ రాయుడు అకస్మాత్తుగా మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసిన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వాహన దారులు హెల్మెట్ తప్పని సరి

ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్ న్యూస్:** ద్వి చక్ర వాహన దారులు హెల్మెట్ తప్పని సరి గా ఉపయోగించాలని నందలూరు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. బుధవారం కడప రేణిగుంట జాతీయ రహదారి నందు గల వ్యవయసాయ చెక్ పోస్ట్ వద్ద తన సిబ్బంది తో కలసి వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంభందించిన పత్రాలు లేని వారికి చలనాలు వేయడం జరిగిందిఅనిఆయనఅన్నారు.అలాగేమైనర్ లు వాహనాలు వారి తల్లిదండ్రులు ఇవ్వరాదనిఅన్నారు. ఆర్‌టిఐ నిభందనలు తప్పక పాటించాలని సూచించారు. ప్రభుత్వం విధించే జరిమానులు వేయడం జరుగుతుందని తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు తనిఖీ చేపట్టిన సీఐ టీ బాబు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో కడప- చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్పోస్ట్ వద్ద బుధవారం సాయంత్రం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ బాబు ద్విచక్ర వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టి పలు వాహనదారులకు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టి బాబు మాట్లాడుతూ హెల్మెట్, వాహన పత్రాలు, లేని ద్విచక్ర వాహనదారులను తనిఖీలుచేపట్టిఒక్కోవాహనానికి185,రూచొప్పున10 ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు అన్నారు మద్యం సేవించి వాహనం నడిపిన, ముగ్గురు వ్యక్తులు వాహనంలో వెళ్లిన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు

## ఈనెల 23న మదనపల్లిలో జరిగే బౌద్ధ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరండి

బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు

**కలకడ మేజర్‌న్యూస్:** మదనపల్లి బుద్ధుని కొండలోజరిగేబౌద్ధసమ్మేళనకార్యక్రమానికి బుద్ధిస్టులు, అంబేద్కరిస్టులు సమాజ హితం కోరే కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు కోరారు. పాలకుంట శ్రీనివాసులు నేడు పీలేరులో బాస్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో మదనపల్లి బుద్ధుని కొండలో దక్షిణాది రాష్ట్రాల బహుజన నాయకులు మరియు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన బౌద్ధ భిక్షువులతోబౌద్ధసమ్మేళనం కార్యక్రమం నిర్వహించి నూతన బుద్ధుని విగ్రహాన్ని పునప్రతిష్టిస్తారని లిఈ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమావలవన్ తో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి బహుజన నాయకులు మరియు బౌద్ధ బిక్షువులు హాజరవుతున్నారనిలి కావున బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, కుల సంఘ నాయకులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యల



హాజరై జయప్రదం చేయవలసిందిగా పాలకుంట శ్రీనివాసులుకోరారు. ఈకార్యక్రమంలో బాస్ నాయ కులు ముల్లంగి గురవయ్య,గుండ్లూరి రవీంద్ర, వంగిమళ్ళగురునాథ,సతీష్,రామకృష్ణ పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**రైల్వేకోడూరు,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ0 ఇన్చార్జి గోసాల దేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్ శాంతయ్య ఆధ్వర్యంలో, స్వర్గీయ, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ, 81,వ, జన్మదిన శుభ సందర్భంగా, కేక్ కట్ చేసి పంచిపెట్టారు, ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి గోశాల దేవి, రాష్ట్ర నాయకులు శాంతంగా మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ గారు, టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక, రంగాలలో గొప్ప గొప్ప సంస్కరణ లు చేపట్టి భారతదేశంలో కొత్త కొత్త



టెక్నాలజీలు పరిచయం చేస్తూ యువతకు గొప్ప మార్గదర్శక, దేశాన్ని నడిపించారని ఆయన తన చివరి ఊపిరి ఉన్నంతవరకు భారత దేశ ప్రజల సంక్షేమ కోసం దేశాన్ని ప్రగతి బాటలో నడిపించారన్నారు, ఆయన తన చిన్న వయసును 40 సంవత్సరము లోని భారత ప్రధాని బాధ్యతలు చేపట్టి భారతదేశానికి స్ఫూర్తిగా నిలిచారు, అదేవిధంగా, రాబోయే రోజుల్లో తన తనయుడు, శ్రీ రాహుల్ గాంధీ గారు కాబోయే ప్రధాని అని, 2029లో,అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ, గవర్నమెంట్‌ఫామ్ చేస్తామని ధీమా వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, చిట్వేలు మండలం ఎస్సి నాయకుడు బొమ్మనుబోయి నాగరాజు,పుల్లంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు సిగమాల రవి, రైల్వే కోడూరు నియోజక వర్గం విద్యార్థి నాయకుడు శివ, పెనగలూరు మండల నాయకుడు, కొత్తూరు అనిల్ కుమార్,

## బొప్పాయి రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలి

రైల్వేకోడూరు తహశీల్దార్‌తో బొప్పాయి రైతు సంఘం నాయకులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని బొప్పాయి రైతులకుకనీసగిట్టుబాటు ధర కల్పించాలని కలెక్టర్ ఆదేశాలు అమలు చేయాలని రైల్వే కోడూరు తహశీల్దార్అమర్నాథ్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, సిఐటియు నాయకులు, కలిసి, చర్చించారు. సోమవారం రైతు సంఘ నాయకులు సబ్ కలెక్టర్‌ని కలిసి కనీస ధర కలెక్టర్ నిర్ణయించిన 10 రూపాయలు అమలు చేయాలని కోరిన విషయం గుర్తు చేయడం విదితమే.కోడూరు తాసిల్దార్ మాట్లాడుతూ సబ్ కలెక్టర్ అధికారులతో సమావేశమై, 9 కంటే ధర తగ్గించిన దళారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. ఎమ్మార్వో రైతు సంఘ నాయకుల ఆధ్వర్యంలో కొంతమంది వ్యాపారస్తులతో ఫోన్లో చర్చలు జరిపారు. తొమ్మిది రూపాయలు ధర ఇస్తున్నామని చెప్పారు. ఒకరిద్దరూ,



ఏడు నుంచి 8 రూపాయలు ఇస్తున్నారని చెప్పగా వారిపై ఎమ్మార్వో ఆగ్రహించారు. తొమ్మిది రూపాయలు తగ్గించకూడదు ఇచ్చి తీరాలి, పది రూపాయలు పెంచేందుకు రైతులకు న్యాయం చేయాలని లేకుంటే సీరియస్‌గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులుతో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షులు లింగాల యానాదయ్య, ఆంధ్రప్రదేశ రైతు సంఘం నాయకులు, చిట్వేల్ మండలం కన్వీనర్, ఏదోటి ఆదినారాయణ, కో కన్వీనర్, శివకృష్ణ చౌదరి, కో కన్వీనర్, కొత్తపల్లి. ఈశ్వరయ్య, జగదీష్, రైల్వే కోడూరు రైతు సంఘం నాయకులు, శివారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే టీ తాగుదాం చర్చించుకుందాం



### ఏపీజీఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి లక్ష్మి ప్రసాద్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్య నారాయణ నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డైట్ ఉద్యోగులతో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించిఉద్యోగులకురావలసినపిఆర్సి అరియర్, డి. ఎ .అరియర్ వాటిని పట్టించుకోలేదు అలాగే 3 సంవత్సరాలసరెండర్‌లీవ్స్‌పెండింగ్ ఉన్నాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడు కుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు లక్ష్మి ప్రసాద్ హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగులసమస్యలనుపరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుం దాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్య లను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళు తున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకుఇంతవరకురిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగులకు మండలకేంద్రంలో కాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జామ చేసుకొని ఇటు ఇల్లు,అటుప్రభుత్వబకాయిలు రెండు నెరవేరుతాయి అని రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు ఉద్యోగులతో చెప్పారు. దీనికి అందరు ముక్తకంఠంతో ఏకగ్రీవం తెలిపారు.సత్వరం ఉద్యో గులబకాయిలచెల్లింపునకుమార్గాన్ని ఆలోచిం చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్యజిల్లాఉద్యోగులకోరారు. ఈ కార్యక్ర మంలోజిల్లాఅధ్యక్షులుడాక్టర్‌లక్ష్మీప్రసాద్, ఆర్గనైజిం గ్ సెక్రటరీ బాలాజీ, డైట్ ఇంచార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహా రెడ్డి ,రాయచోటి తాలూకా అధ్యక్షులు సాయికుమార్, కార్యదర్శి సుజిత్ దాల్ , పెన్నపర్ సంగం అధ్యక్షులు రాజా, సభ్యులు తిరుపతి శ్రీనివాసులు, డైట్ లెక్చరర్ గిరిబాబు యాదవ్ , మోహన్ నాయక్, శివ భాస్కర్ , రెడ్డప్ప రెడ్డి డైట్ అధ్యాపకులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ వస్తుంది

### ఆందోళన వద్దు - ఎంపీడీవో రామచంద్ర



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల వ్యాప్తంగా వికలత్వం పెన్షన్లలో నోటీసులందన వికలాంగులు ఎవ్వరు అధైర్య పడవలసిన పనిలేదని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ వస్తుందని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ సభ భవనంలో నోటీసుల అందిన వికలాంగుల నుండివినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వీరి వివరాలను వాట్సాప్ ద్వారా పై స్థాయి అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. అధికారులు వీరందరికీ రీటెస్ట్ నిర్వహించి అర్హులైన వారందరినీ గుర్తిస్తారని తెలిపారు. మండలంలో సుమారు 30 మంది పైనవికలత్వం పింఛన్దారులకు నోటీసులు అందించినట్లు తెలిపారు. వారికి సంబంధించిన సదరం సర్టిఫికెట్లతో దరఖాస్తు అందించారని వాటన్నిటిని పరిశీలించి పంపడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత బోగస్ పింఛన్లపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు ఈ సర్వేలో జిల్లాలో చాలామందికి నోటీసులు అందాయన్నారు అర్హులైన వారికి అన్యాయం జరగదన్నారు.

# వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి సీఐ వెంకటేశులు..

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ పరిధిలోని ప్రతి గ్రామంలో భక్తిశ్రద్ధలతో సంప్రదాయ పద్ధతులతో జరుపుకొనే వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలకు సంబం ధించి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలకు అనుమతుల కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా ganeshutsav.net అనే వెబ్సైట్ను ప్రారంభించి దని,మండపాల నిర్వాహకులు ఈ వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందవచ్చని,అనుమతులు పొందడానికి ఎటు వంటిరుసుముచెల్లించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ అధికారి మండప స్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని ఎన్ఓసి జారీ చేస్తారని, బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు మాత్రమే ఈ అనుమ తులు తప్పనిసరి అని,ఈ ఆన్లైన్ వ్యవస్థ ఉత్సవా లను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహిం చడానికి ఉద్దేశించబడిందని అన్నారు.మండపాలు ఏర్పాటు చేసేవేడుకలుజరుపుకునేనిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తుగా స్థానికంగా ఉండే పోలీస్ స్టేషన్లో అనుమతిపొందాలని,ప్రజలకుఎటువంటి ఇబ్బం దులుకలకుండారహదారుల్లో నడిరోడ్లపై విగ్రహాలు ఉంచరాదని మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్



అంతరాయం కలగకుండా జాగ్రత్తలు పాటించా లని, గ్రామాల్లో వినాయక మండపాల వద్ద అశ్లీల నృత్యాలు మరియు శబ్ద కాలుష్యం చేరాదని,నిబం ధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశులు తెలిపారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవా లని సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 తేదీ వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలిగించ కుండాకమిటీసభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. మండపాల వద్ద రాజకీయ పార్టీల పాటలకు అనుమతి లేదని భక్తి పాటలకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు త్వరగా అనుమతులు తీసుకొని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిమజ్జనం చేపట్టే ప్రాంతాలు తేదీలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శాంతి యుతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



### రాష్ట్ర అధ్యక్షుడు బోదేషా వల్లి డిమాండ్

**పీలేరు మేజర్‌న్యూస్ :** ఈనెల 15వ తేదీ నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తో ఆటో డ్రైవర్ల ఆదాయం 50 శాతానికి తగ్గడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అని వారి సంక్షేమానికి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బోదేషా వల్లి తెలిపారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాల యంలో ఆటో డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సర్ప్రైజ్ వార్త చెబుతానని పత్రికల ద్వారా తెలిపి ఉన్నారు. ఐదు రోజులకు మునుపు కూడా ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో ఆటో డ్రైవర్ల లను అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చి ఉన్నారు. రాష్ట్రస్థాయిలో ఆటో డ్రైవర్ల లు 50% ఫైనాన్స్ కంపెనీలలో రుణాలు తీసుకుని ఉన్నారని గత ఐదు రోజులుగా ఆటోలలో మహిళల ప్రయాణం తగ్గిందని ఓవర్ లోడ్ వేస్తే పోలీసులు ఫైన్ లు వేస్తున్నారని, రికార్డులు సరిగా లేవని వేధిస్తున్నారని ఫిట్నెస్ సర్టిఫికెట్కు మోటార్ వెహికల్ అధికారి కార్యాలయంలో మామూలు ఇచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు నాయుడు స్పందించి మా బ్రతుకులలో వెలుగు నింపాలని బోదేషావల్లి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆటో డ్రైవర్ల పట్టణ ఉపాధ్యక్షుడు మూడే రమణా నాయక్, మరియు డ్రైవర్లు సయ్యద్, హరినాథ, సుబ్రహ్మణ్యం, నెట్టిబండ రవి, ఖాజా, మాధవరెడ్డి, చక్రపాణి, నరసింహులు, రాజశేఖర్,సోమేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న నగర పంచాయతీ ఏఈ రాజేందర్

### - కమిషనర్ జీ.వి పల్లవి ఆధ్వర్యంలో ఘనసన్మానం

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ ఏఈ రాజేందర్ హిందూపురం మున్సిపాలిటీ ఏఈగా బదిలీ అయ్యారు.ఈ నేపథ్యంలో బుధవారం నగర పంచాయతీ కమిషనర్ జీవీ పల్లవి,మేనేజర్ టి.రాములు ఆధ్వర్యంలో శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లవి మాట్లాడుతూ ఏఈ రాజేందర్ వృత్తి పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసేవారన్నారు.తోటి అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి నగర పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఇక్కడ నుండి ఆయన బదిలీ అవడం కొంత ఇబ్బందికరమే అయినప్పటికీ,ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు సర్వసాధా రణమేనన్నారు.ఆయనకు భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.



# ప్రపంచ దోమల దినోత్సవంపై అవగాహన ర్యాలీ

**నందలూరు మేజర్‌న్యూస్:** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా నందలూరు మండలం లో డాక్టర్ శరత్ కమల్ ఆధ్వర్యంలో లో ర్యాలీ మరియు కాలేజ్ లో ఇంటర్మీడియట్ పిల్లల కు మీటింగ్‌ఏర్పాటుచేసి దోమల వలన వచ్చు వ్యాధుల గురించి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణ , సబ్ యూనిట్ ఆఫీసర్, యస్. యస్. దాస్ , జువాలజీ లెక్చరర్ మాట్లాడుతూ, దోమలు చాలా రకాలు ఉన్నాయి కానీ ముఖ్యముగా మన ప్రాంతములో లో కొన్ని దోమలు ఏడీస్ ఈజిప్ట్ దోమలు మంచి నీటిలో పెరుగుతాయి. ఇవి కుట్టడం వలన డెంగీ మరియు చికెన్ గున్యా వ్యాధులు వస్తాయి, ఎనాఫిలిస్ దోమలు కూడా మంచి నీటిలో పెరుగతాయి , వీటి వలన మలేరియా వ్యాధులు వస్తాయి, అలాగే క్యూలెక్స్ దోమలు మురికి నీటిలో పెరుగతాయి వీటి వలన బోధకాలు, మరియు మెదడు వాపు జ్వరాలు వస్తాయి, కావున ప్రజలు అందరు మన ఇంటిలో వాడుకొనే తొట్టి లో నీటిని వారము కు ఒక సారి శుభ్రంగా కడిగి మళ్ళీ శుభ్రంగా నీళ్ళ పట్టు కోవాలి, ఇంటి పరిసరాలను శుభ్రముగా ఉంచు కోవాలి, ఇంటి బయట పాత టైర్స్ పాత కుండలు



వాడని రోళ్ళలో వర్షం నీరు నిల్వకుండా చూసుకోవాలి, దోమలు కుట్టకుండా రాత్రి లో దోమ తెరలు వాడాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రైడే పాటించాలని, దోమ తెరలు వాడాలి అని అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, యస్. యస్. దాస్ కాలేజ్ ప్రిన్సిపాల్ హెల్త్ స్టాఫ్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై ప్రజలల్లో తీవ్రవ్యతిరేకత

▪ నిబంధనల పేరుతో సూపర్ సిక్స్ పథకాలకు తూట్లు ▪ మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని మదనపల్లె నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శించారు.బుధవారం పట్టణంలోని ఒకటో వార్డు నందు కౌన్సిలర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి నిస్సార్ అహ్మదుతోపాటు మాజీ ఎమ్మెల్సీ,వైకాపా రాష్ట్ర కార్యదర్శి నరేష్ కుమార్ రెడ్డి,ఏపీఎండీసీ మాజీ చైర్ పర్సన్ షమీం అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా కిరణ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా వీరందరికీ కౌన్సిలర్ శ్రీనివాసులు పూల మాలలు,శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమాన్ని గాలికొదిలేసి, కక్ష్య సాధింపు చర్యలకు దిగుతోందన్నారు. ఎంపీ మిథున్ రెడ్డిని లిక్కర్ స్కాంలో అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి నాయకులు దాడులు,దౌర్జన్యాలు అధికమైపోయా యని,శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయన్నారు.నిబంధనలపేరిట సూపర్ సిక్స్ పథకాలలో కోత విధిస్తోందని, ఇటీవల చాలా మందికి దివ్యాంగులకు పింఛన్లను తొలగించారని విమర్శించారు.దీంతో వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ పార దర్శకంగా సంక్షేమ పథకాలు అంద జేయడం జరిగిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పాలనకు తూట్లు పొడుస్తూ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజాదరణ పెరుగుతోందని,మంగళవారం రాజంపేటకు విచ్చేసిన సందర్భంగా అనూహ్య రీతిలో ప్రజలు తరలివచ్చి జగనన్నపై తమ అభిమానాన్ని చాటుకున్నారన్నారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా 2029లో జగన్మోహన్ రెడ్డి ఏపీకి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న మోసపూరిత విధానాలను ప్రజలకు వివరించారు.అదేవిధంగా రింగు రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరు కావాలని 101 టెంకాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనంత మునిశేఖర్,నర్రీ బాబాయ్,శంకర్ రెడ్డి, సిద్దేశ్వర్, సాంబశివ, శ్రీరాములు,నారాయణ స్వామి, జగన్,చలపతి,ఇడగొట్టి మల్లికార్జున, ముక్కుంట్ల జగదీష్,కొత్తపల్లె మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,శారదా రెడ్డి,వినూతా భాయి ,నాగమణి,మంజుల తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ పంచాయతీ అవార్డు గ్రహీత మణికుమారకు ఘన సన్మానం

- హాజరైన కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి - నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మదనపల్లి మండలం, కురవంక గ్రామ పంచాయతీ సెక్రటరీ సి.మణి కుమార్ బెస్ట్ పంచాయతీ సెక్రటరీ అవార్డు అందుకోవడం పట్ల నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 1వ వార్డు మెంబర్ మరియు సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.కృష్ణ మూర్తి అభినందనలు తెలిపారు.బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు జి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ చేతులు మీదుగా కృష్ణ మూర్తితో కలసి సి.మణి కుమారుని శాలువా,పుష్ప గుచ్చం,పూలమాలతో సన్మానించి,నవజీవన్ వెల్ఫేర్



సొసైటీ జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కలెక్టరుచే పంచాయతీ కార్యదర్శి మణి కుమార్ విశిష్ట సేవలకిగాను బెస్ట్ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు,ప్రసంసా పత్రం అందుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. అలాగే పంచాయతీ పరిధిలో మరింత బాధ్యతా యుతంగా ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పంచాయతీ 1వ వార్డు మెంబర్,నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గొంగడి కృష్ణమూర్తి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రజలకు బాధ్యతా యుతంగా సేవలు అందించి అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఇలాగే ప్రజలకు చేరువలో వుంటూ ప్రజల ఆధరాబిమానాలను చురగొనాలని అకాంక్షించారు.సన్మాన గ్రహిత సి.మణి కుమార్ మాట్లాడుతూ తనకునవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలోసర్పంచ్‌ద్వారాసన్మానించి,శుభాకాంక్షలు తెలపడం తమ బాధ్యతలను మరింత పెంచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళికతో ముందుకెళ్తే విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగొచ్చు

- మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమం - హాజరైన స్టూడెంట్ ట్రైబ్ కంపెనీ సి.ఈ.ఓ చరణ్ లక్కరాజు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి బుధవారం హైదరాబాదులోని స్టూడెంట్ ట్రైబ్ కంపెనీ సి.ఈ.ఓ శ్రీ చరణ్ లక్కరాజు విచ్చేశారు. విద్యార్థులు వ్యాపారవేత్తలుగా మారడానికి కావలసిన అంశాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సుపై వివరించారు. విద్యార్థులు ప్రతి విషయాన్నీ సీరియసుగా తీసుకో కూడదని అన్నారు.విద్యార్థులు ఏ విషయాన్నీ అయిన క్లుప్తంగా వినాలని,వాటిని అర్థం చేసుకోవాలన్నారు .జనరేటివ్ ప్రీ-ట్రైన్డ్ ట్రాన్స్‌ఫార్మర్ గురుంచి విద్యార్థులకు వివరించారు.ఎంతోమంది మనకు ఎన్నో విషయాలు చెబుతూ ఉంటారని,మనకు మనం ముందుగా ప్రస్తుతం పరిశ్రమల్లో జరుగుతున్న లేటెస్ట్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలన్నారు.ఇంజనీరింగ్ ఒకటే చేస్తే మనం జీవితంలో సెటిల్ కాము అని,మనకు అడిషనల్‌గా ఆర్టిఫిషల్,డేటా సైన్స్,బ్లాక్ చైన్,రోబోటిక్స్ వంటికోర్సులనుఅడిషనల్‌చేస్తేఫ్యూచర్ బాగుంటుంన్నారు.ప్రతి 3 నెలలకు ఒక కొత్త టెక్నాలజీ వస్తోందని,వాటిపై దృష్టి పెట్టాలను ఆయన అన్నారు.ప్రతి ఒక్కరికి డిగ్రీ ముఖ్యమని అనుకోకుండా టెక్నాలజీపై దృష్టి పెట్టి మంచి స్థాయికి రావాలనిఆయనఅన్నారు.ప్రతిఇంజనీరింగ్ కోర్సులో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# మానవతా సంస్థ సేవలు చిరస్మరణీయం

విద్యార్థులతో ర్యాలీ మానవ ఆహారం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మానవతా సేవా సంస్థ చేస్తున్న సేవలు చిరస్మరణీయంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి కోసం మానవతా దృక్పథంతో మెలగాలని ప్రతి ఒక్కరూ మానవతా విలువలు కలిగి ఉండాలని ఉద్దేశ్యముతో సుండుపల్లి ఎంఈఓ2 రవి నాయక్, మానవతా డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, మానవతా సమస్త వ్యవస్థాపకు ఎస్ రామచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఎం కె ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, మండల పరివేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తో ర్యాలీని నిర్వహించి సుండుపల్లి మండల కేంద్రంలోని కూడలి నందు మానవహారం ఏర్పడి మానవతా సంస్థ చేసే కార్యక్రమాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ వారు తెలియజేస్తూ సుండుపల్లి మండల వ్యాప్తంగా ఆపదలో ఉన్నవారికి సంస్థ నిర్వాహకులు సహృదయం తో శాంతిరథం అంబులెన్స్ ఏర్పాటు, బాడీ ఫీజర్లు ఏర్పాటు, అలాగే విద్యార్థులతో నైపుణ్యత పెంచుట కొరకు పర్యావరణాన్ని పరిరక్షించుట వంటి సేవాలు మన్నలను పొందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎంకేఆర్ జూనియర్ కళాశాల అధ్యాపక బృందానికి, వైఎస్ఆర్ స్కూల్ అధ్యాపక బృందానికి, వశిష్ట హై స్కూల్ అధ్యాపక బృందానికి, శారద హై స్కూల్ అధ్యాపక బృందానికి, లిటిల్ పవర్ హైస్కూల్ అధ్యాపక బృందానికి మానవత సంస్థ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత మండల అధ్యక్షులు లక్ష్మయ్య నాయుడు, హరి, తదితరులు పాల్గొన్నారు.

# రహదారులున్న బస్సు సౌకర్యాలు లేవు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు - పట్టించుకోని అధికారులు

**సంబేపల్లి మేజర్ న్యూస్** : మండలంలోని పలు గ్రామాలకు రహదారులున్న ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి గ్రామాలకు తారులు ఏర్పాటు చేశారు అయితే ఆర్టీసీ బస్సులను నడపడం మర్చిపోయారు ఆటోలను ఆశ్రయించిన పరిస్థితి నెలకొంది నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్న తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు ఆటోలలో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది మండలంలో శెట్టిపల్లి పంచాయతీ పెద్ద బిడికి చిన్న బిడ్డకి గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల ఓటమి ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో గ్రామాలకు బస్సులు లేవని పలువురు మహిళలు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మారుమూల ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడిపి ప్రజలకు చూడాలని పలువురు కోరుతున్నారు.





# ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ కార్యక్రమం

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం రాయవరం గ్రామపంచాయతీ ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1897వ సంవత్సరంలో సర్ రోనాల్డ్ దాస్ దోమలను కనుగున్నారని కావున అందుచేత ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. అలాగే దోమల ద్వారా మల్లేరియా, డెంగు,చికెన్ గున్యా, మెదడువాపు, బోధ వ్యాధి (ఫైలేరియా) అనే వ్యాధులు దోమల ద్వారా సంభవిస్తాయని రావణ అతి ఒకరు ఇంటి పరిసరాల్లో నీరు నిలవ లేకుండా చేసుకోవాలని కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కూలర్స్ లో మీరును నిల్వ లేకుండా చూసుకోవాలని అలాగే వాటర్ ట్యాంకుల పై మూతలను మార్చాలని ఉన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం ఇంటిలోని నీటి పాత్రులు సుబ్రపరుచుకోవాలని, అలాగే తప్పనిసరిగా దోమతెరలు వాడాలని రాత్రిపూట వేపాకు పొగ వేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ, సి హెచ్ ఓ లు,ఏఎన్ఎంలు,ఎల్టిశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్లకు తీవ్రనష్టం

## ఎఫ్.సి సేవలను మదనపల్లె ఆర్టీవో కార్యాలయంలో పునరుద్ధరించాలి - సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్ల ధర్నా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవడానికి నేడు జరిగే మంత్రివర్గసమావేశంలోముందుకు తీసుకురావాలని ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు వాహనమిత్ర పథకం అమలు చేయాలని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివ,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముబారక్, బిఎంఎస్ మదనపల్లి మండల కార్యదర్శి రెడ్డి బాషాలు డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల కటుంబా లను ఆదుకోవాలని కోరుతూ బుధవారం మదనపల్లి సబ్ - కలెక్టర్ కార్యాలయం వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదే రాష్ట్రంలోని అధికార కూటమి ప్రభుత్వం ఆగస్టు 15, 20225 నుండి రాష్ట్రంలోని మహిళలందరికి ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తోందని,దీనిని ఆటో వర్కర్స్ యూనియన్లుగా స్వాగతిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఆటో డ్రైవర్లు మరియు మోటారు కార్మికుల విజ్ఞప్తిని పరిశీలించి ఆగస్టు 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో అందరికి న్యాయం జరిగేలా ఆటో డ్రైవర్ల సమస్యలపై చర్చ జరపాలని కోరారు. చదువుకున్న లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు,వ్యానులు,ట్యాక్సీలను ప్రైవేట్ ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకుని మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు ప్రయాణీకులను చేరవేస్తూ ప్రభుత్వానికి కోట్లాది రూపాయులు పన్నులు చెల్లిస్తూ కంటి మీద కునుకు లేకుండా కుటుంబాలను పోషించు కుంటున్నారని తెలిపారు. 2024 సంవత్సరం ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీల మేరకు ఆటో డ్రైవర్లు మోటరు కార్మికులకు వాహనమిత్ర క్రింద రూ.15 వేలు ఇస్తామని, జరిమానాలు పెంచే జీ.ఓ.నెంబరు 21,31ను రద్దు చేస్తామని,మోటారు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని,కొత్త వాహనాలకు 5 శాతం వడ్డీతో బ్యాంకు రుణాలు మంజూరు చేస్తామని,ఉచితంగా చంద్రన్న ప్రమాధ భీమా రూ.10 లక్షలు అమలు చేస్తామని,పక్క రాష్ట్రాలకంటే పెట్రోల్,డీజల్ ధరలు తగ్గిస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా ఆటో డ్రైవర్ల కొట్టడం దుర్మార్గమన్నారు.ఆటోలకు ఎఫ్.సి సేవలు మదనపల్లి ఆర్టీవో కార్యాలయం కాకుండా రాయచోటిలో చేయడం మానుకోవాలని, మదన పల్లి ఆర్టీవో కార్యాలయంలోనే యదావిధిగా ఎఫ్ సి సేవలు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,వ్యవసాయ కార్మికసంఘంనాయకులుచంద్రశేఖర్ ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా,రెడ్డెప్ప,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, మస్తాన్, అస్లాం,మహమ్మద్,కరీముల్లా,రమణ నాయక్, చందు,వీర్రాజు,ఖాదర్ భాషా,షంషీర్ పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

## - మదనపల్లి డిఎస్పి మహేంద్ర స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఈనెల 27వ తేదీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర స్పష్టం చేశారు.బుధవారం మదనపల్లి సబ్ డివిజనల్ అధికారి కార్యాలయం నందు వన్ టౌన్ సీఐ పి.మహమ్మద్ రఫీ,టూ టౌన్ సీఐ రాజారెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ హిందువులకు పరమ పవిత్రమైన పర్వదినం వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,పోలీసునిబంధనలకులోబడేవేడుకలునిర్వహించు కోవాలన్నారు.పట్టణంలోపలు వీధుల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీ అని,అందుకు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు ఆయా స్టేషన్లపరిధిలో అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాల న్నారు.అదేవిధంగా ప్రజలకుఇబ్బందిలేకుండాచూడాలని,లౌడ్‌స్పీకర్లుఏర్పాటు చేసి శబ్ద కాలుష్యం చేయరాదన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కావున వినాయకఉత్సవకమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని సూచించారు.

# మా పూర్వీకుల నుండి సంక్రమించిన ఆస్తిని కాజేయాలని కుట్ర

## - అధికారులు చొరవ చూపి మా భూమిని కాపాడాలి - బాధితుడు భావాజాన్ విజ్ఞప్తి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రెవిన్యూ అధికారులు చొరవ చూపి తమ ఆస్తిని కాపాడాలని,మా తాత తరిగొండ మస్తాన్ సాహెబుకు చెందిన భూమిని ఆక్రమించేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని బాధితుడు భావాజాన్ కుటుంబ సభ్యులు అధికారులను కోరారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మా తాత తరిగొండ మస్తాన్ సాహెబ్ పేరుతో కురబలకోట మండలం మట్లివారిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 1328/2లో 5.18 ఎకరాల పొలం ఉందని,నేటికీ ఆ పొలం మా తాత పేరుతోనే ఉందని వన్ బి,అడంగల్ నందు సైతం మా తాత పేరుతోనే పొలం ఉందని బావాజాన్ తెలిపారు.మా తాతకు మా నాన్న జాఫర్ వల్లి కుమారుడు కాగా ఆయనకు మేము నలుగురు కుమారులు రహంతుల్లా,చాంద్ బాషా,బావాజాన్,ఆమీన్ పీర్ లు ఉన్నామని తెలిపారు.ఈ భూమిపైన మా నాన్న చెల్లెలు సైతం భాగం కావాలంటూ కోర్టులో కేసు వేసిందని తెలిపారు.అయితే ఈ భూమి తమదంటూ కొంతమంది మంగళవారం అక్రమంగా ప్రవేశించి, తమతో గొడవకు దిగడం జరిగిందని తెలిపారు.రెవెన్యూ అధికారులు మా భూమిని పరిశీలించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# రెవిన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయండి

## ప్రజా సమస్యలను నిర్దిష్ట కాల పరిమితిలోగా పరిష్కరించండి - రెవిన్యూ అంశాల శిక్షణా కార్యక్రమంలో దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన విజ్ఞప్తులు, భూముల రీ సర్వే, భూమి రికార్డుల శుద్ధి, రికార్డుల అప్డేషన్ తదితర రెవెన్యూ అంశాల్లో అధికారులు నిబద్ధతతో వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి శుభ ఫంక్షన్ హాల్‌లో రెవెన్యూ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి భూ అక్రమణల నివారణ, ప్రజలతో వ్యవహరించే విధానం పాత భూ వివాదాల పరిష్కారం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అంశాలపై కీలక సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఈసందర్భంగాజిల్లాకలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వీఆర్వోలు, తాసిల్దారులు, ఆర్డీఓలను ఆదేశించారు. ప్రతిరోజూ రెవెన్యూకు సంబంధించిన పనుల్లో కొంత గ్యాప్ కనిపిస్తోందని, సరైన పరిజ్ఞానం లేకపోవడం, తెలుసు కోవాలన్న జిజ్ఞాస లోపించడం వల్ల ఆలస్యాలు జరుగుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. నూతన మార్పులను క్షుణ్ణంగా అధ్యయనం చేసుకుని త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన సమస్యల పరిష్కారంపై ఎన్నో మార్లు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది వీఆర్వోల్లో మార్పు కనిపించడం లేదన్నారు. అర్జీలు మన చేతిలో ఉన్నప్పటికీ వాటిని క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే సులభంగా పరిష్కార మార్గాలు కనిపిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక వీఆర్వోను కేటాయించినప్పటికీ గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో ఇబ్బందులు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించారు. జిల్లాలో రీ సర్వే, జాయింట్ ఎల్పీఎంల సమస్యలు అనేకం పెండింగ్ లో ఉన్నాయని, దీంతో 965 కుటుంబాలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నారన్నారు. సంబంధిత బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని కలెక్టర్ తెలిపారు. వెబ్ ల్యాండ్ ఆధారం చేసుకుని భూములు ఎవరి పేరుమీద ఉన్నాయో, ఆ భూముల్లో ఎవరున్నారు అన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. భూ సమస్యలను సరిగా పరిష్కరించకపోవడం వలన పిజిఆర్ఎస్‌లో అనేక దరఖాస్తులు వస్తున్నాయని, ఈ అంశంపై సిసిఎల్ఏ కూడా సీరియస్‌గా ఉందని కలెక్టర్ తెలిపారు. కోర్టు వివాదాలు, పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు మినహా ఇతర భూ వివాదాల పరిష్కారంలో అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిబంధనల ప్రకారం నిబద్ధతతో పనులు చేయాలని ఆయన ఆదేశించారు. వీఆర్వోలు తమ పనితీరును మెరుగుపరుచుకుని క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిసి పూర్తిస్థాయి విచారణ చేపట్టి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు ఎవరి పని వాళ్లు చేసుకుంటూ సమన్వయంతో ప్రజాసమస్యలపరిష్కారానికి తోడ్పాటు అందించాలన్నారు. రస్తా వివాదాలపై కూడా అనేక అర్జీలు వస్తున్నందున గ్రామ సర్వేయర్లు జాగ్రత్తగా వ్యవహరించి పారదర్శక చర్యలుతీసుకోవాలనికలెక్టర్ ఆదేశించారు. ఇకపై రెవెన్యూ అంశాలపై ఆడిట్ నిర్వహిస్తామని, లోపాలు బయటపడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసు కోవడంలో వెనుకాడబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. వాగులు, వంకలు, ఇతర ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటిని పరిరక్షించడం రెవెన్యూ అధికారుల బాధ్యతఅనిఆయన ఆదేశించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి మరియు భూఅక్రమణలనివారణ,ప్రజలతోవ్యవహరించే విధానంపై పాత భూ వివాదాల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి, రికార్డుల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవడం, సమస్యలను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించడంపై దృష్టి సారించే అంశాలపై శిక్షణ నిచ్చారు.



# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయండి

ఏఐటియుసి అధ్యక్షులు మాదరాజు గంగాధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : బుధవారం ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం,రాజంపేట నియోజకవర్గం నుండి ఏఐటీయూసీ ఆటో యూనియన్ కార్మికులు డ్రైవర్లు భారీ సంఖ్యలో హాజరై ర్యాలీ కార్యక్రమం జయప్రదం చేశారు.ఏఐటియుసిఆటో యూనియన్ రాష్ట్ర సమితి నిర్ణయంలో భాగంగా ఆటో డ్రైవర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పి.ఎల్ నరసింహులు భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మహేష్ ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ నాగేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ రాజంపేట కార్యదర్శి కామ్రేడ్ దేవర ఏఐటీయూసీ రాజంపేట నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ గాలి చంద్ర కామ్రేడ్ సికిందర్ హాజరై నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనదని ఇకనైనా ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.రాష్ట్రంలో ఆటో ట్రాన్స్ పోర్ట్ కార్మికుల పెద్ద మొత్తంలో జరిమానాలు విధించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 21ని తక్షణమే రద్దు చేయాలని,ఆటో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి కార్మికుడికి వాహన మిత్రను అమలు చేయాలని, ఆటో వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి దినం విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని,పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాలను కేటాయించాలని, ఆటో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ వారు అన్నారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గంలోని రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట,పెనగలూరు చిట్వేలి మండలాలకు చెందిన ఆటో కార్మికులు ఏఐటీయూసీ నాయకులు ర్యాలీలో పాల్గొనడానికి భారీగా తరలివచ్చారు.

# బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు:గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో పి ఎం జి ఎస్ వై ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా ఐదు (5)కోట్ల రూపాయలతో కోడూరు గుర్రప్పాలెంకు సంబంధించిన బ్రిడ్జి శాంక్షన్ అయ్యి నేడు పనులు జరుగుతుండగా అకస్మాత్తుగా వెళ్లి పనులను పరిశీలించి పనుల స్థితిగతులపై అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకొని, రాబోయే వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని పనులు త్వరగా పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, సర్పంచ్ హరికృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు జాగ్రత్తలతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

– కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల

**కలికిరి మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చునని కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల సూచించారు. ఈ మధ్యన జిల్లాలో కురిసిన వర్షాలకు రైతులకు సలహాలు ఇవ్వడం కొరకు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి శాస్త్రవేత్తలు డాక్టర్ సి. హెచ్. భార్గవ రామిరెడ్డి, డాక్టర్ సహదేవ మరియు జిల్లా వనరులకేంద్రం, వ్యవసాయ అధికారి పి.రామకృష్ణ రాజు మంగళవారం మరియు బుధవారం కలికిరి మండలంలోని మర్రికుంటపల్లి, మేడికుర్తి గ్రామం మరియు కె.వి పల్లి మండలంలోని తిమ్మాపురం పీలేరు మండలంలోని జంగంపల్లిలో వరి, టమోటా, బొప్పాయి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ప్రస్తుతం వరిలో జీవన ఎరువులు వినియోగించాలని, వేరుశనగ పంటలో మొవ్వు కుళ్ళు మరియు కాండంకుళ్ళు వైరస్ తెగులు గమనించి మొక్కల్ని పీకి కాల్చి వేయాలని సూచించారు. ఆకుల చివర్లు పసుపు రంగులోకి మారడం పచ్చ దోమ ద్వారా కలిగిందని, అదుపులో ఉందని, తీవ్రత పెరిగితే నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.ల్లీ/లీ. నీటిలో కలిపిపిచికారి చేయాలని తెలిపారు. వయ్యారిభామ కలుపు మొక్కలను తీసి వేసి కాల్చివేయాలని సూచించారు. వేరుశనగ కలుపు తీసే సమయంలో 200 కిలోలు జిప్సం ఎకరాకు వేయాలని తెలిపారు. టమోటా పంటలో ఆకుమాడు తెగులు మరియు ఆకుమచ్చ తెగులు గమనించి నివారణగా టేబుకొనజోల్ ం ట్రైపాక్సీస్ట్రోబిన్ 0.7 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని, అలాగే బూడిద తెగులు నివారణకు మైక్లోబుటానిల్ 1 గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని చెప్పారు. బొప్పాయి పంటలో ఆకు ముడత వైరస్ తెగులు గమనించి థయోమిథాక్సమ్ 0.3 గ్రా. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయమన్నారు. కార్యక్రమంలోకలికిరివ్యవసాయఅధికారి హేమ లత, మర్రికుంటపల్లి గ్రామ సహాయ వ్యవసాయ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

**నందలూరు మేజర్ న్యూస్:** యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని నందలూరు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక అరవపల్లీ లోని క్రీడా మైదానం నందు ఉన్న యువతకు ఎస్ ఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. తమ భవిష్యత్తు పై ప్రణాళిక వేసుకొని ముందుకు పోవాలని, చెడు వ్యసనాలకు బానిస అవి జీవితాలు పాడు చేసుకోరాదని అన్నారు. త్రాగుడు, మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది వాటిని దూరంగా చేసి ఉజ్వల భవిష్యత్తు రూపుదిద్దు కునేల చేసుకోవాలని అన్నారు. మండలం లో యువత మత్తుకు అలవాటు కాకుండా మంచి మార్గం లో ముందుకు పోవాలని ఆయన కోరారు. అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని కనుక యువత మత్తు పదార్థాలు జోలికి పోవద్దు అని అన్నారు.



# సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బవరం రామాంజులుకు పితృవియోగం

నివాళి అర్పించిన సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సిఐటియు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బవరం రామాంజులు తండ్రి అబ్బవరం వెంకట్రమణ బుధవారం మరణించడంతో పితృవియోగం కలిగింది. గత మూడు సంవత్సరాలుగా ప్రమాదం జరిగి వెన్నెముక సమస్యతో వెంకటరమణ మంచానికి పరిమితమై ఉన్నాడు. మంగళవారం శ్వాస సమస్య ఏర్పడటంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 11 గంటలకు మరణించారు. వెంకట్రమణ కు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పిల్లలకు అందరికీ వివాహాలు అయ్యాయి. పెద్దకుమారుడు మధు ప్రైవేటు కళాశాలలో పని చేస్తున్నాడు. రెండవ కుమారుడు రామాంజులు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడుగా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గా పని చేస్తున్నాడు. వెంకట్రమణ మరణ వార్త దిగ్భ్రాంతి కలిగించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. అబ్బవరంలో వెంకటరమణ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రామాంజులు కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలిపారు. సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ తరపున సంతాపం ప్రకటించారు. కడప జిల్లా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి రెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి హరిశర్మ, ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి మెహరాజ్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన, కార్యదర్శులు హరిప్రసాద్, జాబిర్ తదితరులు నివాళి అర్పించి సంతాపం తెలిపారు. రాయచోటి పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శివగంగ రెడ్డి, సందీప్ స్కూల్ కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి వెంకట్రామిరెడ్డి, వీరభద్ర జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిపిఐ పట్టణ కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు ఓ వరం

చిట్వేలి మండలంలో బాధితులకు చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**చిట్వేలి మేజర్‌న్యూస్** : చిట్వేల్ మండలం, పలు పంచాయతీలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి స్వయంగా బుధవారం, కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,చిట్వేల్ మండలం, వివిధ గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన మొత్తం 165164 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేసిన ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,లబ్ధిదారులు:సింగన రుక్మిణమ్మ – 1,40,000/- (తిమ్మయ్యగారి పల్లి, చిట్వేల్ మండలం) గడ్డం చలపతి – 25,166/- (చిట్వేల్ పట్టణం)అరవ శ్రీధర్ మాట్లాడుతూ "ప్రజల ప్రతి సమస్యకు వెంటనే స్పందించే కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటుంది అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు ఓ వరమన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా లభిస్తున్న ఈ సహాయం అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆపన్నహస్తం అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమం చిట్వేలు మండలం టిడిపి నాయకులు రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, జనసేన నాయకులు మాదాసు నరసింహ, కొనిశెట్టి సుబ్బరాయుడు ,ఉప్పలపాటి శివప్రసాద్ రాజు ,కాటూరి నరసింహ నాయుడు ,మద్దూరి మన్మధ, కదుమూరి నాగరాజు, కొని శెట్టి చక్రి, కావేరి అవినాష్, పెద్దం గారి సాయి, మాదినేని



రాజా, పవన్ రాజు, ఎన్ డి ఏకూటమి నాయకులు, గ్రామస్తులు లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# ఆగస్టు 24 నుండి 26వ తేదీ వరకు శ్రీ కోదండరామాలయంలో పవిత్రోత్సవాలు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్** : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో పవిత్రోత్స వాలు ఆగస్టు 24 నుండి 26వ తేదీ వరకు ఘన ంగా జరుగనున్నాయి. ఆగస్టు 23న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుం టాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవా యితీ. ఇందులో భాగంగా ఆగస్టు 24వ తేదీ ఉదయం చతుష్టానార్చన, పవిత్ర ప్రతిష్ట, సాయంత్రం పవిత్రహోమం, నివేదన, శాత్తుమొర జరుగనున్నాయి. ఆగస్టు 25న ఉదయం పవిత్ర సమర్పణ,సాయంత్రంయాగశాలలోవైదిక కార్యక్ర



మాలు నిర్వహిస్తారు. ఆగస్టు 26న ఉదయం మహా పూర్ణాహుతి,పవిత్రవిసర్జన,కుంభప్రోక్షన, సాయం త్రంశ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరామ స్వా మివారిఉత్సవర్లఊరేగింపు నిర్వహించనున్నారు.

